# 309

“తనకు స్తోత్ర రూపమగు క్రొత్త గీతమును మన దేవుడు నా నోట నుంచెను”

కీర్తనలు 40:3

1. క్రొత్త గీతముచే నా యుల్లముప్పొంగ యేసుని కీర్తింతును
   పరిమళ తైలమును పోలిన నీ నామమునే ప్రేమింతును

పల్లవి: హల్లెలూయ స్తుతి హల్లెలూయ
నా ప్రభుయేసుని గూర్చి పాడెదను
ఇట్టి కృపను నాకు నిత్యము నిచ్చిన - ప్రభుని కీర్తింతును

2. గత కాలమంతయు కాపాడెన్ - కష్టబాధలు కలుగకుండ
   తన ఆశీర్వాదంబులు నా కొసగి సుఖభద్రత నిచ్చెన్ ॥హల్లె॥

3. కొన్నివేళలు క్షణకాలము - తన ముఖమును కప్పుకొనెను ప్రభువే
   తన కోపము మాని తిరిగి నా యెడల - కుమ్మరించును కృపను ॥హల్లె॥

4. కరువు లధికంబగు చుండినను - ప్రభు ఆశ్రయముగనుండు
   పలు స్థలములలో వ్యాధులు వ్యాపింపగ - ప్రభు మమ్ము కాపాడెన్॥హల్లె॥

5. ప్రభు త్వరగా వచ్చును సంతసముగ - మమ్ము జేర్చును పరమందు
   కనిపెట్టెద మనిశం నింగిని జూచుచు ఆశతో గాంచెదము ॥హల్లె॥